# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


జాంద్ర కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నేతలు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 5 : అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ సర్కారు కృషి చేస్తున్నదని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం 11వ వార్డులో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన, క్రిస్టియన్‌పల్లిలో బుద్ధుడి విగ్రహం సమీపంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న స్వకుల శాలి సమాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ఆదర్శనగర్‌లో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న అంధుల కమ్యూనిటీహాల్ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రం అమలు చేస్తున్నామని తెలిపారు. తొమ్మిదేండ్లలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని, జంక్షన్లు సుందరంగా తీర్చిదిద్దామని, విశాలమైన రోడ్ల నిర్మాణం చేట్టామన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా బైపాస్‌రోడ్డు నిర్మాణం చేపట్టామని, మరో బైపాస్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. సాయంత్రం టీడీగుట్ట, మోనప్పగుట్ట కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ వెంకన్న, వైస్ చైర్మన్ గణేశ్, శ్రీరామ జయరామ సంస్థ ఎండీ రాంరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాసులు, రాణి, బీఆర్ఎస్ నాయకుడు రాజు తదితరులు ఉన్నారు. అదేవిధంగా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ 200మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమా శాఖ అధికారి రవీంద్రనాథ్, మైనార్టీ నాయకులు తఖీ, మోసీన్, మునీర్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలోగా మన్యంకొండలో రోప్ వే

పాలమూరు, అక్టోబర్ 5 : పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ దేవస్థానం కొండపైకి వెళ్లేందుకు రూ.50 కోట్లతో చేపట్టనున్న రోప్‌వే పనులకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన్యంకొండలో రోప్‌వే తోపాటు అన్నదాన సత్రం, పార్కు, కల్యాణకట్ట తదితర పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రసాద్ పథకం కింద ప్రతిపాదనలు పంపించామని, కేంద్రం నుంచి అనుమతులు రాకపోవడంతో సీఎం కేసీఆర్ రాష్ట్ర నిధుల నుంచి రూ.50 కోట్లు మంజూరు చేసి తక్షణమే రోప్‌వే పనులు చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మన్యంకొండలో అంతర్జాతీయ స్థాయిలో రోప్‌వేను నిర్మిస్తున్నామని చెప్పారు. ఇది రాష్ట్రంలోనే మొట్టిమొదటి అవుతుందని, దీనిని ఏడాదిలోగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, పర్యటకశాఖ ఎండీ మనోహర్, రోప్ వే, నిర్మాణ సంస్థ డైరెక్టర్ రచన ముఖర్జీ, సీఈ వెంకటరమణ, ఎంపీపీ సుధాశ్రీ, మన్యంకొండ ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ధర్మాపూర్, చౌదర్‌పల్లి, కోడూరు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కాగా ధర్మాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు చుక్క వెంకటయ్య, ఉసెనప్ప, బాలప్ప ఆధ్వర్యంలో 50 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 5 : ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఆర్థోపెడిక్ వార్డులో మూడు ఆధునాతన ఆర్థో ఆపరేషన్ థియేటర్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేశ్, దవాఖాన సూపరింటెండెంట్ జీవన్, ఆర్థోపెడిక్ హెచ్‌వోడీ రాంకిషన్, ఆర్ఎంవోలు, మున్సిపల్ చైర్మన్ నర్సిములు పాల్గొన్నారు.

## జాంద్ర కులస్తులకు గుర్తింపు తెచ్చాం..

మహబూబ్‌నర్ అర్బన్, అక్టోబర్ 5 : జిల్లాలో జాంద్ర కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని వారిని గుర్తించాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి హైదరాబాద్‌లో జాంద్రా కమ్యూనిటీ భవనం నిర్మిస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మౌలాలిగుట్ట వద్ద రూ.కోటితో నిర్మించనున్న జాంద్ర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, కౌన్సిలర్లు వేద,రోజా వెంకటేశ్, జాంద్ర సంఘం అధ్యక్షుడు రామలింగం, శశికాంత్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి ఆకర్షితులై..

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో జాంద్రా సంఘం భూమిపూజ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన జాంద్రా కులస్తులు బోడా అరవింద్, గౌరీశంకర్, అశోక్, శివకుమార్, రవికుమార్, వేణుగోపాల్, శ్రీనివాసులు, చంద్రమౌళి, సురేశ్, వెంకటేశ్, చైతన్య, విజయ్‌కుమార్ సహా 50మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## మరోసారి అధికారంలోకి రావాలి

హన్వాడ, అక్టోబర్ 5 : రాష్ట్రం బాగుండాలంటే రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని పల్లెమోనికాలనీ, పెద్దదర్పల్లి, ఎనిమిదితండా, నాయినోనిపల్లి, ఇబ్రహీంబాద్, తిరుమలగిరి, కొనగట్టుపల్లి గ్రామాల్లో రూ.15కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలతో చర్చించి వారిలో చైతన్యం తీసుకువాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాజుయాదవ్‌తోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## మీ సేవలు చిరస్మరణీయం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 5 : మీరు చేసిన సేవలను చిరస్మరణీయమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు నిర్వహించిన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని వయోవృద్ధులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.


మన్యంకొండ వద్ద రోప్‌వే పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

బాలానగర్, అక్టోబర్ 5 : కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బోడజానంపేటలో సీసీరోడ్లు, వాటర్‌ట్యాంక్, బీటీ రోడ్డు, జీపీ భవనం, గ్రంథాలయం, క్రీడా ప్రాంగణాన్ని సర్పంచ్ చంద్రకళతో కలిసి ప్రారంభించారు. అనంతరం క్రికెట్ కిట్లు, బతుకమ్మ చీరలను అందజేసి, 8మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. అలాగే యూత్ బిల్డింగ్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, పశువైద్యశాల భవనానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు బాలయ్య ఆధ్వర్యంలో 35మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా మండలకేంద్రంలో గౌడ, బుడగ జంఘాల సంఘాల కమ్యూనిటీ భవనానికి, మోతిఘణపూర్‌లో మైనార్టీ, జీపీ భవనం, వడ్డేర కమ్యూనిటీ భవనాలను ప్రారంభించి, మోతిఘణపూర్ నుంచి రాయికల్ వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసి, బతుకమ్మ చీరలను, క్రికెట్ కిట్లను అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు యాదిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో 15మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం గంగాధర్‌పల్లి, ఉడిత్యాల, సూరారం, వీరన్నపల్లి, మాచారం, నేరళ్లపల్లి, ఊటకుంటతండా, దేగావత్‌తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమాల్లో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ వెంకటాచారి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ రజినితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బాలానగర్ : బోడజానంపేటలో వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# ప్రతి ఆడబిడ్డ సంతోషంగా ఉండాలి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్‌టౌన్, అక్టోబర్ 5 : రాష్ట్రంలో దసరా పండుగ రోజు ప్రతి ఆడబిడ్డ సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నదని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మక్తల్ మున్సిపల్ కార్యాలయంతోపాటు మండలంలోని ఉప్పర్‌పల్లి, లింగంపల్లి గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ పండుగను సీఎం కేసీఆర్ అధికారికంగా ప్రకటించారన్నారు. బతుకమ్మ ఆడబిడ్డల పండుగ కాబట్టి అందరికీ చీరలు పంపిణీ చేస్తున్నదని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వనజ, పస్పుల సర్పంచ్, ఉప్పర్‌పల్లి సర్పంచ్ శ్రావణి, లింగంపల్లి సర్పంచ్ సుజాత, మున్సిపల్ కౌన్సిలర్లు ఈసరి కౌసల్య, ఇర్ఫాన్ సుల్తానా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో సద్గుణ, మున్సిపల్ కమిషనర్ బల్‌రాంనాయక్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


బతుకమ్మ చీరలను అందుకున్న మహిళలతో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

# బీఆర్ఎస్ ప్రభుత్వానికే పట్టం కట్టాలి

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- 262 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ


పెబ్బేరులో డబుల్‌బెడ్రూం ఇండ్ల పట్టాలను అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, అక్టోబర్ 5 : సీఎంగా కేసీఆర్‌ను మూడోసారి ఆశీర్వదించి మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కోరారు. గురువారం పెబ్బేరు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి కోట్లాది రూపాయల వ్యయంతో 12 గ్రామాల్లో ఏర్పాటు చేసిన 28 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెబ్బేరు పట్టణంలో 162, గుమ్మడంలో 100 మందికి డబుల్‌బెడ్రూం ఇండ్లు, జర్నలిస్టులకు నివేశన స్థలాల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న తమకు రాబోవు రోజుల్లో మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెబ్బేరులో డబుల్ బెడ్రూం ఇండ్లకు ఎంపికైన మిగితా లబ్ధిదారులకు, రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి దశల వారీగా గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. అలాగే డబుల్‌బెడ్రూం కాలనీని గేటెడ్ కమ్యూనిటీ కాలనీగా రూపుదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించనున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా సాగు నీరు, మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు, ప్రతి రైతు కుటుంబానికి రక్షణనిచ్చే రైతు బీమా, రైతు బంధు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. బీసీ బంధు, దళిత బంధుతో చేతి వృత్తులు, స్వయం ఉపాధికి ఊతమిచ్చామని చెప్పారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పే వారిని నమ్మి మోసపోవద్దని మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ పద్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి, వైస్ ఎంపీపీ బాలచంద్రారెడ్డి, తాసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, నాయకులు వనం రాములు, బుచ్చారెడ్డి, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.